# సీత పాట

క్ర.సం: 185

# సతిపాట.



పాఠశాలల యందలి
బాలికా మణులకును,
సామాన్యముగ నందఱు
యువతీ రత్నములకును
అతిగూఢ మయిన
అధ్యాత్మ విషయమును
సులభముగ దెలుపునట్టి
మిక్కిలి మనోహరమగు
పాట.

చెన్నపట్నము:
రిలిజియస్ ట్రాక్ట్ కంపెని వారి వలన



శ్రీరస్తు.

# సీతపాట.

---

## సాంఖ్యము.

శ్రీరాము జానకీ సీమంతి సీకాము
ధారాధిక శ్యాము దలచి ।
ఆ రాఘునకును నిత్యానపాయిని యైన
ధారుణీ సుతను సేవించి ।
శ్రీ జానకీ రామ సేనాథు కీర్తిమ్మై
రాక్షిళ్ళ హనుమంతు గొలిచి ।
రాజావతంసు సురరాజ వందితు విఘ్న
రాజు నెమ్మదిని పూజించి ।
అవని నారాయణ మహాదేవు లిసువుగాగ
నవతరించిన యట్లు దనకీ ।

ప్రవిమలత మెరయు నారాయణ మహాదేవ
కవుల సద్గురువుల నుతించి ।
ఆర్తరక్షణ కళా స్ఫూర్తి నగు శ్రీలింగ
మూర్తి గురుమూర్తి రొకనాడు ।
ఆర్తులకు బ్రహ్మ విద్యా రహస్యార్థంబు
కీర్తించి రక్షింప దలచి ।
వినుసులో నేనూరు వాక్యములు ముత్యాల
సరులు గూర్చిన భంగిగూర్చి ।
సరస సీతా రామ సంవాద మగు పాట
విరచించె జనులార వినుడి ॥
శ్రీకరం బగుచున్న సాకేత పురములో
శ్రీకాంత మణి సౌధమునను ।
ఏకాంతమున రామ భూకాంతు డుండ సీ
తాకాంత భక్తితో మ్రొక్కి ।
లోకమున ముక్తికి ననేక మార్గంబులం
దేక మార్గంబేది రామా ।

ప్రాకటంబుగ సద్వివేకంబు సులభముగ
నా కెరింగింపు శ్రీరామా ।
అనవ్రంపు మందహాసాస్యుడై రాము డి
ట్లనియె సీతకు వినవె సీతా ।
జనక నందన వేద సారార్థ మడిగితివి
విను మిది రహస్యమే సీతా ।
అష్టాంగ యోగములు కష్ట సాధ్యము లగుట
శిష్టు లివి మెచ్చరే సీతా ।
నష్ట మతు లెప్పుడును చ్ఛిష్టంబు జేయుదురు
భ్రష్ట విజ్ఞానులై సీతా ।
స్పష్టమై వ్యష్టి సమష్టి రూపంబైన
దృష్ట ప్రపంచంబు సీతా ।
దృష్టాంత దార్ష్టాంత శ్రేష్ఠార్థముల నొకట
నష్టంబు గా జేసి సీతా ॥ ౨౦ ॥
అష్ట దళ కమలా వశిష్టుడగు తన్ను గను
దృష్టి గలుగగ జేయు సీతా ।

ఇష్ట దాచార్యోప దిష్టార్థ మగు దృష్టి
శిష్టులకు నిష్ట మిది సీతా ।
రాజ యోగం బిదియ రాజ మార్గము యోగి
రాజు లిది మెత్తురే సీతా ।
ఈ జగంబున నెవ్వరెరుగ రీ మార్గమును
ధీజను లెరుంగుదురు సీతా ।
ఒనరంగ నీరాజ యోగంబు త్రివిధమై
గనుపట్టు ఘనుల కడ సీతా ।
తనరంగ సాంఖ్యంబు తారకంబ మనస్క
మన మూడు విధములై సీతా ।
అందు సాంఖ్యము నీకు ముందుగా వినుపింతు
పొందుగా వినుమింక సీతా ।
అందమై ప్రళయాంతమందు సృష్టికి పూర్వ
మందొక్క చిత్తలరు సీతా ।
అది సచ్చిదానంద మది నిర్వికల్ప మ
ల్లది నిర్వికారమే సీతా ।

అదియె స్వయం జ్యోతి యది సర్వ సంపూర్ణ
మది యహో పరమాత్మ సీతా ॥ ౩౦॥
తొలుత నాతనియందు తోచె నొక మాయదా
గలుగఁ గనె ప్రకృతియై సీతా ।
ఇల యెండ మావులను జలము రజ్జువునందు
చిలువ దోచిన భంగి సీతా ।
విరళి శుక్తికయందు వెండియును కొరుడందు
నరుడు దోచిన భంగి సీతా ।
అరసికను గానిన వంధ్యాపుత్రు చందమున
సరి నందు లేకుండు సీతా ।
అది జగత్కారణం బదియె సృష్టి సమష్టి
యదియె త్రిగుణాత్మకము సీతా ।
అది యనిర్వచనీయ మది జడం బది మాయ
యదియె మోహాత్మకము సీతా ।
విలసిల్లె నవి రెండు విధములై మాయ యన
బలువు గన విద్య యన సీతా ।

వలగొన్న శుద్ధసత్త్వప్రధానము మాయ
మలిన సత్త్వము విద్య సీతా ।
భేదింప తత్ప్రతి బింబిత చిదాభాసు
లాది జీవేశ్వరులు సీతా ।
వాదింతు రిచ్చోట భేద వాదులు దీని
పాదెఱుంగక నున్కి సీతా॥
తగవ్యష్టియగు నవిద్యయ కారణముపాధి
యగు ప్రాజ్ఞునకునుదా సీతా ।
అగణితసమష్టి మాయాంత మిశ్రము పాధి
యగు నీశ్వరునకు దా సీతా ।
జీవుండు మిగుల కించిజ్ఞుండు సర్వజ్ఞు
డా విశ్వనాథుడో సీతా ।
భావింప ముఖ్య బింబము సాక్షి యొక్కడే
జీవేశ్వరులకు దా సీతా ।
వారిద్దరట్లుగా కారణ శరీరములు
కోరి చేకొని యుంద్రు సీతా ।

సారతర సుషుప్త్యవస్థను తెలుపుదురు తచ్ఛ
రీరు లాద్యంతముల సీతా।
ఆ యీశ్వ రాజ్ఞచే నైదు భూతంబు లా
మాయవల్ల జనించె సీతా।
ఆయ బంచీకృత మహాభూతముల లింగ
కాయంబు జనియించె సీతా।
ఆనభః ప్రముఖ భూతాళి సత్వాంశముల
జ్ఞానేంద్రియము లయ్యె సీతా।
వాని సత్వ సమష్టివలన దాజనియించె
మానసము బుద్ధియును సీతా॥ ౫౦॥
వాని రజోగుణ వ్యష్టులను కర్మేంద్రి
యానీక మయ్యెనో సీతా।
వాని రజోగుణా మాసమష్టిచే
ప్రాణాదు లయ్యెనో సీతా।
పది యింద్రియంబులును ప్రాణాదు లైదు నె
మ్మది మనంబును గూడి సీతా।

పదియేడు తత్వముల ప్రబలు సూక్ష్మ శరీర
మది లింగ దేహమో సీతా ।
మరి లింగ దేహ సమష్ట్యుపాధికుడయ్యె
పరుడు సూత్రాత్ముడన సీతా ।
స్థిరత ప్రాజ్ఞుడు లింగ దేహాభిమానుడై
పరగు తైజసుడనగ సీతా ।
మెరసి యయ్యిరువు రమ్మేను లేమనుచు నంది
రువుకొని యెల్లపుడు సీతా ।
అరసి స్వప్నావస్థ నందుదురు వాసనా
పరతంత్రులై యెపుడుసీతా ।
అంచిత పంచీకృతాభాది పంచకము
పంచీకృతంబయ్యె సీతా ।
ఎంచంగ నివియె నైదైదుయయి యున్న చో
పంచీకరణ మంత్రము సీతా ॥
పలుకులు కరంబులును పదములు గుదోపస్థ
రెలమి భూతత్వములు సీతా ।

*

కలిత శబ్ద స్పర్శ గంధ రసరూపములు
సలిల తత్వమ్ములై సీతా।
చనుకర్ణ చక్షునా సారసనాత్వులు
ఘన వహ్ని తత్వములు సీతా।
అనిలతత్వములు ప్రాణాపానములు దాన
వ్యాన సమానముల్ సీతా।
ఘన మనోబుధ్యహంకార చిత్తంబు లెం
చిన నభ స్తత్వములు సీతా।
విను మింక నీచతుర్వింశత్యవయవముల
దనరు స్థూలాంగమో సీతా।
మరి స్థూల దేహ సమష్ట్యుపాధికుడీశు
డరయ వైశ్వానరుడు సీతా।
పరగ స్థూల వ్యష్ట్యుపాధికత విశ్వుడన
బరగె తైజసుడదా సీతా।
అవి రాత్రి దివ్యలు మహా దేవతా దాత్మ్య
భావులై యొల్లవుడు సీతా।

భావించి కడద్రోయ దేవదత్తు డౌకంను
తా వెలయు ఖైవడిని సీతా ।
ఆ యా శరీరంబు లాయా గుణావస్థ లా
యా యభిఖ్యలును సీతా ।
మాయికములవి ద్రోచి వేయగ నఖండ మై
జ్ఞేయంబు లక్ష్యమగు సీతా ।
ఇది మహా వాక్యార్థ మిది యోరహస్యార్థ
మిది యుపో గురుకీలు సీతా ।
అది మహోంకార లక్ష్యార్థమని సజ్జనులు
మదిలో నెరుంగుదురుసీతా॥
తలప సూక్ష్మాంగ నిద్రా తైజస ప్రాణు
లల యుకారార్థమో సీతా ।
తెలియ కారణ సుషుప్తి ప్రాజ్ఞ సర్వేశ్వ
రులు మకారార్థమో సీతా ।
కలస్థూల దేహ జాగ్రద్విశ్వ వైశ్వాన
రులు నకారార్థమో సీతా ।

ఒలయనిదివాచ్యార్థమోంకారమౌ తుదిని
యలఘు లక్ష్యార్థమో సీతా।
తొలుత వాచ్యార్థంబు వెలయ జేసెడిముక్తి
దెలిపెదను వినుమింక సీతా।
అలముకొని యాత్మనాగిన న్నాది కోశములు
విలసిల్లుగను మిట్లు సీతా।
అన్నాది కార్యమై యున్నదీ స్థూలాంగ
మన్నమయ కోశమో సీతా।
మన్నింప రీదేహ మెన్న సజ్జనులు హే
యోన్నతంబగుటచే సీతా।
ప్రాణాదులైదు వాక్పాణ్యాదులై దెనసి
ప్రాణ మయ కోశమౌ సీతా।
ఘ్రాణాదులైదు నొకమానసం బెనసి యలి
వేణి మనోమయమౌ సీతా॥ ౧౦౦॥
జ్ఞానేంద్రియములు ప్రజ్ఞయు గూడి యాధి వి
జ్ఞాన మయ కోశమౌ సీతా।

లీనమగు కేవలాజ్ఞాన తమకారణము
యానందమయ మౌను సీతా ।
కొందరీ యన్నమయ కోశంబు నాత్ముడను
కొందు రజ్ఞానులై సీతా ।
కొందరీ ప్రాణమయ కోశంబు నాత్ముడను
కొందు రజ్ఞానులై సీతా ।
కొందఱు మనోమయ కోశంబు నాత్ముడను
కొందు రజ్ఞానులై సీతా ।
కొందరీ బుద్ధిమయ కోశంబు నాత్ముడను
కొందు రజ్ఞానులై సీతా ।
కొందరా నందమయ కోశంబు నాత్ముడను
కొందు రజ్ఞానులై సీతా ।
కొందరీ యాత్మ వతి మందులై శూన్యమును
కొందు రెద నెంతయును సీతా ।
కొంద రతి సూక్ష్మమని కొందరతి మధ్యమని
కొందరు మహాత్తనియు సీతా ।

అందు చిత్తని యచిత్తనియు చిదచిత్తనియు
కొండ రనుకొందురే సీతా। ౧౧౦॥
ఘటము గనుగొనువాడు ఘటమునకు భిన్నుడై
ఘటములం గనునట్లు సీతా।
చటుల దేహాదివిశ్వము జూచు నే దేహ
పటలంబు గానింక సీతా।
యీరీతి నింద్రియము లీక్షించు నే నెట్లు
వేరుగా నుందును సీతా।
ఆరీతి బుద్ధ్యహంకార మానసములకు
వేరగుచు నుందును సీతా।
నా నేల నా చెలియ నా యాకసంబు మఱి
నా వాయువను[illegible]ొనుచు సీతా।
నానాస నాజిహ్వా నాప్రాణ ధీచిత్త
మానసములను గొనుచు సీతా।
నానా విధంబులను నాయదను వాడెవో
నేనేమి యనుగాను సీతా।

మానసముతో గూడి నేను నేననువాడ
నేను నేనునుగాను సీతా ।
తాను నేననువాడ నేననుచు దెలియు చి
ద్భావమే నగుదునో సీతా॥
మేనితో గూడియే మేనుముట్టెడి దాని
లో నెఱింగెడు వాడ సీతా । ౧౦౧
వీనులను గూడి వెలిలోని చప్పుళ్లు విను
జ్ఞాన స్వరూపుడను సీతా ।
కనుదోయి చేజూడ గల విశ్వమంతయును
గనువాడ నేనుమీ సీతా ।
మునుకొన్న జిహ్వచే మోదమున మ్రుచుచుఁ
గనువాడ నేనుమ్మి సీతా ।
ఘన నాసతో గూడి గంధంబు లెల్ల మూ
ర్కొనువాడ నేనుమీ సీతా ।
మనసుతో గూడి పలుమారు సంకల్పించు
ఘన సాక్షి నేనుమీ సీతా ।

పలుకుచును నడుచుచును పనులు చేయుచు మదిని
దలచువాడను నేను సీతా ।
వెలిలోన నొకరీతి వెలుగుచును వెలుగులను
వెలిగించు వాడనే సీతా ।
యేమియును జేయని నిరామయుడనే పర
ప్రేమాస్పదుండనే సీతా ।
నామ రూపంబు లెన్నడు లేవు నాకు చి
ద్వ్యోమ స్వరూపుడను సీతా ।
నేను దేహముగాను ఇంద్రియంబులు గాను
ప్రాణంబు లునుగాను సీతా ॥ ౧౩౦॥
కాను నే బుద్ధ్యహంకారములు మానసం
బును శూన్యమునుగాను సీతా ।
కానుస్థూలంబు సూక్ష్మముగాను దీర్ఘంబు
గాను హ్రస్వముగాను సీతా ।
కాను కానమువాడ గాను గాననువాడ
గావనెడి వాడనే సీతా ।

దేహంబు మందిరము లోపలి పదార్థములు
దీపింప జేయుగతి సీతా ।
యేపార భాస్కరుం డీవిశ్వ మంతయును
జూపట్టి జేయు గతి సీతా ।
వ్యాపకుడనై శరీరాది ప్రపంచంబు
దీపింప జేయుదును సీతా ।
లోపలను వెలుపలను రూపమున వెలుగుచి
ద్రూపుడను నేనుమీ సీతా ।
మెరుగుదు నెరుంగనను మెరుక మరపుల నెఱి
మెరుక నే నేనుమీ సీతా ।
సంతతంబు యూహాలన్నియు పూని యూహించు
పరమాత్ముడను నేను సీతా ।
ఘనత దేహాద్యహంకారాంత్య దృశ్యంబు
గను దృక్కు నేనుమీ సీతా ॥ ౧౮౦।
తనువులకు మూడవస్థలకు సాక్షిని సాక్షి
నని తెలియు వాడనే సీతా ।

క్షరము దేహాద్యహంకారాంత దృశ్యము
అక్షరము ద్రుక్కది నేను సీతా ।
క్షరము లేకున్న నక్షరసంజ్ఞ లేనిచో
పురుషోత్తముడ నేను సీతా ।
పంచేంద్రియములచే పంచ తన్మాత్రలవి
యెంచకను ఘనుడనే సీతా ।
పంచ కోశంబులను పంచ భూతంబులను
గాంచు చిదాత్మనే సీతా ।
తెలిసినది తెలియనది తెలియగలనింక నను
తెలివి నేనగుదునో సీతా ।
తెలియ జెప్పగరాని తెలివియది తెలివిచే
తెలివినే తెలియదగు సీతా ।
దండిగా బహురంధ్ర భాండంబులో దీప
ముండి వెల్గిన రీతి సీతా ।
నిండి సర్వేంద్రియాన్విత దేహ మధ్యమున
నుండి వెలుగుదు నేను సీతా ।

దే హేంద్రియప్రాణ ధీమనంబుల కను
ప్రాహకుడ నేనుమీ సీతా ॥ ౧౫౮!
దే హేంద్రియ ప్రాణ ధీమాన సములు నై
దేహి నగ్గన లేవు సీతా ।
వెలయు జ్ఞాతృజ్ఞాన విజ్ఞేయముల మీరి
వెలుగు చుండుదు నేనుసీతా ।
కలిమి లేములు నాకు గలుగ వెన్నడు వాని
గలిగించు వాడనే సీతా ।
సరి సయు స్వాంతంబు సన్నిధిని నూది చె
చ్చెర సంచరించు గతి సీతా ।
సరవిసీ మనము నాసన్నిధానంబు చే
చెరియించు జడమయ్యుసీతా ।
తలపగా దహనుండు త ప్తలోహము నందు
విలసిల్లు చందమున సీతా ।
వెలిలోన నాశరీతి వివిధదేహములందు
వెలుగుచుండుదును నేను సీతా ।

ధరణీజలాగ్ని వాతవ్యోమ పఙ్క్తిలో
మెరయు చిత్కళ నేను సీతా ।
తరణేందు వహ్ని సౌదామినీ తారకాం
తస్తేజమే సుమీ సీతా ।
సాకారుఁడనుగాను సాక్షినై యుండుటని
రాకారుఁడను గాను సీతా ॥ ౧౬౦॥
ఆకాశమఖిలంబు నంటి యుంటని భంగి
ప్రాకృతుడనే కాను సీతా ।
తగజగంబుల కుపాదానంబును నిమిత్త
మును నే తలపోయు సీతా ।
మృగతృష్ణికాంబువుల పగిదినాయందు నీ
జగము లెన్నడు లేవు సీతా ।
జ్ఞానులకు తుది సచ్చిదానంద మయుఁడనై
కానబడు చుందును సీతా।
మానినీ మణి సచ్చిదానంద మయుని గా
ధ్యానింప దగు నన్ను సీతా ।

బహుళ కాలత్రయో పాధి సంఘంబుల
సహితుండనై యుండి సీతా ।
బహుళ కాలత్రయో పాధి సందోహ మి
మ్మహి నాశమై పోన సీతా ।
అక్షరాక్షర సార సాక్షినై యుండుటను
సాక్షి సద్రూపుడను సీతా ।
లక్ష్య లక్ష్యోపాధు లెక్కించ గూలిన వి
లక్షణా క్షరుడ నే సీతా ।
సకరజాగ్రత్స్వప్న సుషుప్తులం దొకరీతి
నొకడనై యుండుదును సీతా ॥ ౧౪౦
ఒకటియుం దొకట లేకుండనవస్థాత్రయం
బొక దినంబున జూడు సీతా ।
ఆరీతి వార మాసాబ్ద యుగ కల్పాంత
వారంబు లందునో సీతా ।
మీరి యన్నిటికిని వేరై వసించుటను
భూరి సద్రూపుడను సీతా ।

శాస్త్ర యోగ్యాఖ్యలోపాధి సంఘాతముని
షేధించి తన్నుదా సీతా ।
శోధింప సర్వ నిషేధావశీ భూత
బోధస్వరూపుడ నగుచు సీతా ।
సాధువశ్యాలకే సమాధియందాగి సర్వ
శాధి వర్తితుడనై సీతా ।
సాధనా భావచిత్సాక్షినై యుంటనో
నైష్ఠి సదాత్ముడను సీతా ।
ఇదిఘటంబిది పటంబిది గృహంబిది
వృక్షమిదిమహా శైలమనిసీతా ।
ఇది యూరిది యరణ్యమిదినద్య మిది తృణం
బిది జంతుజాలమని సీతా ।
ఇదిభూమియిది జలంబిది వహ్నియిది వాయు
విది యంతరిక్షమనిసీతా ॥ ౧౮౦
ఇది యెండ యిదివాన యిది రేయిబగలిదియు
యిదియు రేయెండయనిసీతా ।

ఇతడర్కు డితడింద్రు డీదిక్పాలకగణం
బితడు భూదేవుడని సీతా ।
ఇతను భూమీశ్వరుం డితడు వైశ్యుడు శూద్రు
డీతడాతండనుచు సీతా ।
ఇది దేహమిది ప్రాణమిది మనం బిదిబుద్ధి
యిది మహాజ్ఞానమని సీతా ।
ఇవి కామమిది క్రోధమిది లోభమిది మోహ
మదమత్సరంబులని సీతా ।
ఇవి కన్ను లివివీను లివి హస్తపాదంబు
లివి క్షుత్పిపాసలని సీతా ।
ఇవి కర్మములు సుప్తి యివి స్వప్న జాగ్రత
యివి వేరె తండనుచు సీతా ।
దీపించుచున్న స్వారోపితాంత బాహ్య
రూప నామార్థముల సీతా ।
మోక్షోస్థ సాధనము చేపట్ట కెరుగుటన్న
రూప చిద్రూపదను సీతా ।

అఖిల కార్యములందు సుఖమిచ్చు యించుటను
సుఖరూపుడను సుమీ సీతా ॥ ౧౯౦॥
సఖపర ప్రేమకాస్పదుడనై యుండుదును
సుఖరూపుడను గాన సీతా ।
వలిసుఃఖ మయు మకావిషయముల్ సుఖములై
యిలదోచు టెల్లనో సీతా ।
అలరంగ మత్స్వరూపానందలవ సము
జ్జ్వల భావమున సుమీ సీతా ।
అతుల దుఃఖంబెల్ల నాగంతుకము సుఖం
బతివ స్వాభావికముసీతా ।
సతతంబు నటుగాన సతిశయతర నిత్య
తతసుఖాత్ముడ నేను సీతా ।
పూని యీగతి సచ్చిదానంద మయుడనై
నేనుండు టెరిగినను సీతా ।
ధ్యానించి ఘనులు మోక్షానందులై సచ్చి
దానంద మొందుదురు సీతా ।

సారసేతుణ యిదియె సాంఖ్యయోగము మహా
సారతరమిది సుమీసీతా ।
తారకము పాప సంహారకము సంసార
తారకము వినుమింక సీతా ।

---

సాంఖ్యము సంపూర్ణము.

---

శ్రీరస్తు.

# సీత పాట.

## తారకము.

---

సారసువిచారమే కారణము తజ్ఞులకు
తారకం బజ్ఞులకు సీతా॥ ౨౦౦॥
భూరి సంసార విస్తార పారావార
తారకము తారకము సీతా।
తారకంబునకు ముద్రా పంచకము గల్గు
కోరియవి యెఱుగదగు సీతా।
భూరి తర ఖేచరీ భూచరీ మధ్యములు
చారు ముద్రలు మూడు సీతా।
సరసమగు షణ్ముఖి శాంభవీ ముద్రలీ
ధర మహా భద్రములు సీతా।
వరసద్గురూప దేశమున నిమ్మైవింటి
నెఱుగదగు క్రమముచే సీతా।

విజనస్థలమున నుర్వి సుఖాసీనుఁడై
విజితేంద్రియగాత్రుఁడై సీతా।
భజియింపదగు యోగభావమున నాలిజము
యామద్వయములోన సీతా।
కనుమూసినదైన నొక్కట విచ్చినదైన నే
ర్పొసర భ్రూమధ్యమున సీతా।
మనసు నిశ్చలదృష్టి గనుట ఖేచరియంద్రు
విను మూర్ధ్వదృష్టి యిది సీతా।
మును నాసికాగ్రమ్ముల నచంచల దృష్టి
గనుట భూచరియంద్రు సీతా॥ ౨౧౦।
ననయ భ్రూమధ్య నాసామధ్య మొకరీతి
గనుట మధ్యమమంద్రు సీతా।
ఘనకర్ణయుగ నాసికా నేత్రములు మూసి
తనర భ్రూమధ్యమున సీతా।
మనమునొక్కట నిల్పి నాదబిందు ప్రభల
గనుట షణ్ముఖియంద్రు సీతా।

గతనిమేషోన్మేష ఘనబహిర్దృష్టి సు
స్థితమనః పవనముల సీతా ।
సతతమంతర్లక్ష్య మతి యుక్తి గనుట యీ
షితిని శాంభవియంత్రము సీతా ।
తనుబహిర్మధ్య మాంత ర్లక్ష్యములు కళా
జనక సాధనములో సీతా ।
ఘన నాద బిందు శంకర కళా జనక సా
ధనము లీవ లిరెండు సీతా ।
తొలుదొల్లనాదబిందు కళానుభవక్రమము
దెలిపెదను వినుమింక సీతా ।
కలితతర్జనులచే కర్ణముల్ మూయ లో
పలినాద మెనగబడు సీతా ॥
మొదలుచిణిచిణి బ్రమువ్రమాయుచిణిచిణి యనుచు
విదప వాదించునో సీతా॥ ౧౨౦॥
తుదినిఘంటానాదమునమ్రోయు ప్రణవమా
విదపహృత్కమలమున సీతా ।

మమకారపుత్రియనుకూలాయ సాధింపను
త్తముడల్లమాప్రభుసీతా ।
క్రమముదప్పకమృదంగంబువాయించుచం
దము దెల్పునంత వినుసీతా ।
సమత వైరాగ్యవిజ్ఞానోపరతియుయూ
రములు తాండవమాడసీతా॥ ౨౮౦॥
శమదమాద్యఖిలసస్యములంకురింపగా
నమృతంబునిండారసీతా ।
తతచిదాకాశమధ్యగతబిందుపయోద
మతులానిలోద్ధతినిసీతా ।
శ్రుతిగతినిదప్పకతిసుఖముగాగనుశ్రాయు
సతివయాపిమ్మటను సీతా ।
ఈరీతిదశగతులమీరినాదిందునోం
కారమది వినవలయుసీతా ।
మూరిమినకారంబుకారముకార మోం
కారమగునేకమైసీతా ।

అది మేఘఘంటానాదసదృశస్వనంబుతోఁ
హృదయాబ్జమునమ్రోయుసీతా ।
మునులునాదామృతముమది గ్రోలకున్నగ
ల్గదుముక్తిసుఖమిందుసీతా ।
నాదంబుసంభృతాహ్లాదంబుజేతమనః
ఖేదంబు దలపోయసీతా ।
మోదంబుచిత్తప్రసాదంబుననిసర్వ
వేదంబులువచించుసీతా ।
నాదామృతంబు పానముచేయకున్నచో
లేద న్నిపత్వంబుసీతా॥ ౭౫౦॥
తాదాని సన్నిపత్వంబు లేకున్నచో
లేదు దేవత్వంబుసీతా ।
వెలిలోని నడిమిచూపుల చూపు చిత్కళల్
దెలిపెదను వినుమింకసీతా ।
తొలుతకన్నులనామికలమూసి నుదటచూ
పులునిల్పిచూడదగుసీతా ।
3

మునుహృదాకాశంబుగనిపించు తత్ప్రిథను
కనుచూపుమేరనోసీతా।
పవిబూని యాకాశ పంచకము గనుపించు
వినుమాహృదభ్రిమునసీతా।
ప్రకాంతిగుణ విరహితాకాశమన దగు ని
రాకారగగనమునుసీతా।
ప్రాకటంబుగ తమః పటలమాపాభ్రిముః
రాకాశ మననొప్పుసీతా।
ఆకాశ కాలానలాకార గగనము మ
హాకాశమననొప్పుసీతా।
శ్రీకరోద్యత్ప్రభాచిత్రమానభము త
త్వాకాశమననొప్పుసీతా।
ఆకోటి కోట్యర్క భాకరాభ్రింబు సూ
ర్యాకాశమనిపించుసీతా॥ ౨౭౦.
ఆకాశపంచ కంబీకరణినొప్పుచుని
వేకమున పరికింపసీతా।

ంకుగలచిత్కళల చందంబు వినువ్హాదా
సందంబుగానింకసీతా।
ందాకినీకుంద మందార సుమబృంద
సుందరాచ్ఛ ప్రభలసీతా ।
లనైర్మల్యప్రవాళిమూర్తికను వ
ల్లీసన్నిభరుచుల్సీతా ।
ాలితాంబుజ రాగజాలగోమేధిక వి
శాలకాంతిచ్ఛటల్సీతా ।
ంపువన్నెలుమాని కంపుతళ్కులును
చ్ఛంపుపచ్చలరంగుసీతా।
ంపారు నెరికుందనంపు బంగరుచాయ
పెంపునింపు నెరుంగుసీతా।
ృస్తమోనాశ ఖద్యోతమానన
ద్విద్యుల్లతా ప్రభలుసీతా ।
హృద్యతపావేద్య ఖద్యోతసముదాయ
ప్రోద్యద్యుతిచ్ఛటల్సీతా ।

ఘోరాంధకారసంపూర్ణితోరుసవారి
వారివాహవ్యతులుసీతా॥ ౨౦
సాంద్రకపూర్ణార డింభీర తారాకార
భూరిచ్ఛవిచ్ఛటల్సీతా ।
నెఱసియు ప్రచండవితండ ఖండప్రభా
తండోపతండములుసీతా ।
మెండుసీతా ఖండబ్రహ్మాండలాంబరవీథి
నొండొండగనుపించుసీతా ।
అంతట నిశాంత బోధారుణోదయదీ
యంతంతవిలసిల్లసీతా ।
సంత తాజ్ఞానసమనుధ్వాంత మజ్ఞమనోఁగ
హాంతరంబులడాఁగసీతా ।
మరిత్రివేణీ సంగమమున హంసవిలాస
గరిమక్రీడింపగాసీతా ।
కరముప్పవిమలమత్సరసీరుహములెల్ల
వరుస రంజిల్లగా సీతా ।

సుంక కేంద్రియపంచ కేందీవరంబులం
దందముకుళింపగాసీతా ।
పొంకముగానంవిశానందాబ్ధి చెంతహృద
యేందుడయ్యెన జారసీతా ।
నిండాండకమలోద్భ వాండముల్వెలిగించు
చుంటు నిజకళితోడసీతా॥ ౨౫౦
చండచిదఖండమార్తాండ మండలముకను
పండువుగనుదయించుసీతా ।
పూనియపరోక్ష విజ్ఞానచక్షువులంత
లోనమెల్లనవిచ్చిసీతా ।
మానిగాజ్ఞానకుసుమగుచయాలింగనము
మానితనుశయ్యేడిగిసీతా ।
పూని వైరాగ్యవిజ్ఞానోపరతినమా
ధానాంగనలుగొలువసీతా ।
స్వానుభవ సానంద మానసంబున శుచి
స్నానాదు లొగిజేసిసీతా ।

అలరకశ్వర్ధీంద్రియాదులను వెసనెవ్వ
డలరింపఁజుంచునో సీతా ।
వెలయఁ దద్దేవసవితృసత్ప్రకాశంబు
నెలమి నేననుకొనుచు సీతా ।
భాసురంగలోచనాంబువుల చేనానంద
ఘనబాష్పకాఘ్ర్యము సీతా ।
అనుదయాస్తమయ చేతన జగత్సాక్షి కా
య్యాననమఖించిదో సీతా ।
స్థిరతత్త్వవిధిని సందేహమం దేహాది
పరులవిఘ్నమడంచి సీతా ॥ ౨౯౦
జరమానజపము కేవలవృత్తి కాన్యథా
పరమహాధ్యానంబు సీతా ।
పరిస్రీయాత్మపూజను ముముక్షుంచు సు
స్థిరతగావింపదగు సీతా ।
పరమచిత్సూర్య బింబంబు మధ్యాహ్నగతి
కరణిదీపింపఁగవి సీతా ।

సహజ ఖండానంద రసమనుభవించి యప్పు
డసమానమూర్తి నైనసీతా।
ననసంతటను చిత్తవిశ్రాంతి తాంబూల
మొనగ గ్గైసేయదగుసీతా।
కలికి యంతట బహు వికల్ప సంకల్ప ఖగ
కలకలంబులణంగుసీతా।
వలయగా దేహాత్మ వృత్తియను సూర్యాది
మ్ములనస్తమింపగను సీతా।
కలికి విదితా విదిత ఘనచక్రమిథునంబు
బలిమిమైనెడబాయసీతా।
కలితలయవిక్షేపక కషాయకమలముల్
తలచూపకమునుంగసీతా।
నిలయుబ్రహ్మాకారవృత్తులను కుముదము
ల్పొలసిల్లుచుండగాసీతా॥ ౩౦౪
తలపఖండజ్ఞాన తారకానివహముల
తెలివివెలవెలఁబోవసీతా।

బలునైనవిపరీతభావనా తిమిరంబు
విలయమొందింపుచునుసీతా ।
సలలితాఖండచిచ్చంద్ర మండలముదం
జెలువ్వాడంబరవీధిసీతా ।
అప్పుడు తురీయపర్యంకమునముక్తిసతి
మెప్పుగానలుముకొనిసీతా ।
ఉప్పొంగిమోదమున తెప్పరిలిసుఖనిద్ర
నప్పుడటుచెందదగుసీతా ।
కలశుభాశుభసర్వకర్మజాలేంధన
మ్ములభస్మముగజేసిసీతా ।
కలితసద్వీపములచిత్కనకమయవహ్నిమం
డలమురంజిలునంతసీతా ।
ప్రమదరాగ ద్వేషపశువులనుప్రణవ మం
త్రముచేతవధియించిసీతా ।
అమలనానా వాసనాజ్యవిష యేంధ
నములతోడను గూడిసీతా ।

స్వానుభవపూర్ణ విజ్ఞానాగ్నిమండలము
　　లోనన్ యున్నవెల్గు సీతా॥　　　3౧౦॥

ఆనందరససోమ పానంబు సేయదగు
　　పూనకముముక్తుడో సీతా।

మహాసూర్య సోమాగ్ని మండలమధ్య
　　సీమయందంతలో సీతా।

ధామహేమ ధామోగ్ర ధామోష్ణధామ స
　　ద్ధామాత్మకంబగుచు సీతా।

మండితవసంత ప్రచండమధ్యాహ్న మా
　　ర్తాండమండలముగతి సీతా।

పున్న మనాఁటి పండు వెన్నెలలోలుకి
　　చంకుచందురుమాడ్కి సీతా।

జ్వాలికాంచిత తప్తశాతకుంభాలయ
　　కాలానలమురీతి సీతా।

లలో యదమధ్యనిర్యత్సుసౌదామి
　　నీ లతికచందమున సీతా।

తుదిమనఃపవనబిందువులుహంసంబుచే
చెదరవనిమెరుగుమీసీతా ।
హంసతత్వముగనునామహాత్ముడెపరమ
హంసపకుడియ్యావససీతా ।
సంసారదుఃఖనాశన కగంబిదిమహా
హంసతత్వార్థణంబుసీతా ।
నెలదిడెబ్బదిరెండువేలనాడులుచాల
వెలయునీదేహామునసీతా ।
అలరగనిడాపింగళాది నాడులుముఖ్య
ములగుపదియందులోసీతా ।
వెలయుడెబ్బదిరెండు వేలనాడులునిండి
వెలుగుదశవాయువులుసీతా ।
దశవాయువులలోన తద్దశేంద్రియములకు
వశమైమనంబలరుసీతా॥ ౫౭౦
విశదతన్మారుతాన్వితమనోగ్రములత
ద్వైతతెందకనుండుసీతా ।

[illegible]బుద్ధియగును జీవాశ్రయంబదిసర్వ
మదియనందగుసుషుమ్నా సీతా।

[illegible]ధోముఖమైనహృదయ కంజముతోడ
[illegible]యధోముఖమగుచుసీతా।

[illegible] మనోనిలయహృదయ చంచలము[illegible]
కదలు నెప్పుడోసీతా।

[illegible] నాసదశనాడి కాంతరంబునవి[illegible]
కిటవాయుదశకంబుసీతా।

[illegible]గతిమాన్పి యొక్కటిజేసి వానితో
[illegible]మనంబును గూర్చిసీతా।

[illegible]పవనములతో మహా హంసమును
నేమించి యోచించిసీతా।

కామించియానాద కళలానుషుమ్న యం
దామీద మెరుగదగుసీతా।

[illegible]గుహాకారము బ్రహ్మమగుస్వకారముమాయ
యగునదియె బిందువోసీతా।

సాగదొందునా ప్రకృతిపురుష సంయోగమును
తగుమధ్యబిందువగుసీతా । ౩౫౦
అదిజీవహంసమానది హృదయకమలముఁ
బొదలులోఁ వెలినిండిసీతా ।
అదియాసుషుమ్నయందడగుకీల్దెలియదగు
మొదలశ్రీగురునొద్దసీతా ।
అలహృద్గతప్రాణ మరుదెంచుద్వాదశాం
గుళమాత్ర మొగివెలికిసీతా ।
అలరారు రేచ కంబదియుచట బొలయునద్ది
యులబహిఃకుంభకముసీతా ।
అరీతిహృదయంబు దూరునావాయువది
పూరకంబననొప్పుసీతా ।
చేరియావాయువటుగూడునంతఃకుంభ
కారూఢియిదియనియాసీతా ॥
ఘనత రేచక పూరకప్రకుంభక గతుల
దనరునిల్లనిలంబుసీతా ।

సమదాని హంస మంత్ర బాహ్యములదాని
సముపరించిచరించుసీతా।
కలనియిరువదియొక్క వెయ్యారునూరుమా
లఁల కేయిబగలుదాసీతా।
వెల ముషట్కమలముల విహరించుమూలకుం
డలినుండి తనుదానె సీతా। 3౬౦॥
కుడి యెడమనాడులను కుదురుకొని వాయువులు
నడుచు నని యెరుగుమీ సీతా।
నుసుము నెమ్మదిదాని విడువకనె లోలోన
నడిసడనంటియోసీతా।
నసినడినాళిమున ద్విదళమున హంసంబు
బొదలునని యెరుగుమీ సీతా।
సదమలంబగు హంసపదమే సుషుమ్నయని
ద్విదళమని యెరుగుమీ సీతా।
అదిసూక్ష్మదృష్టిచే నరయుదగుదృష్టికది
మొదలుతుదియదిసుమీ సీతా।

అదియెనాద స్థలంబదియెతద్వ్యాప్తిమస్త్య
పదమనియెఱుంగుమీసీతా।
[illegible]మనోగృగ్బధ్య పరమగుసుషుమ్నయం[illegible]
పలుహంసనాదమునసీతా।
ఘటియించిచూడనంతట దానినడుమనో
క్కటవానినడుపుచునుసీతా।
స్ఫటికప్రభా మలాంచ స్వయంజ్యోతియె
క్కటిప్రకాశించునోసీతా।
చెలువమానసమనస్సంయుక్తహంసమ
చ్చటవిలయమొందునోసీతా॥ ౩౦
ఉరుహంసనాదపూర్వోత్తరారణిజనిత
వరచిత్కళాగ్నిచేసీతా।
ఉరుహంసనాద పూర్వోత్తరారణులగాగు
టరుదెడరికొల్పిననుసీతా।
అంగంబుబిందువు లింగంబు నాదంబు
లింగాంగసంగమోసీతా।

మంగళోదారచిన్మయకళాసారమని
లింగాంగులెన్నుదురుసీతా।
తన్మహాబిందునాదకళాలయాభ్యాస
ము న్తన్యవస్థయగుసీతా।
చిన్మయానంద పరశివుడంచు వెలుగుచే
తన్మయుండయ్యోగిసీతా।
కలమనఃపవనములుకర్పూరశిఖభంగి
విలయంబునొందగాసీతా।
పలుమరునివాతదీపముభంగినచలుఁడై
వెలుగునిశ్చేష్టుఁడైసీతా।
ఇదియె తారకయోగమింకనీకమనస్క
పదమెఱింగింతునోసీతా।
కడసియమనస్కమార్గము నెఱుంగనివాఁడు
తుదినసార్థకమగునుసీతా। ౯౦।

తారకముసంపూర్ణము.



అని యెనాద స్థలంబది యెత దూ్క్రిమ శ్వ
పదమని మెరుంగుమీ సీతా।
... మనోన్మగ్నభృగ్వ పరమగునుషుమ్న యు
నటుహంస నాదమునసీతా।
ఘటియించిచూడ నంతట దానినడుమ నొ
క్కటవానినపుచును సీతా।
స్ఫటికప్రభా మలాంచ స్వయంజ్యోతియొ
క్కటిప్రకాశించునో సీతా।
చ...లమానసమనస్సంయుక్తహంసము
చ్చటవిలయమొందునో సీతా॥ ౩౪౦
ఈ మహంసనాదిపూర్వోత్తరారణిజనిత
వరచిత్కళాగ్ని చేసీ తా।
ఈ రుహంసనాద పూర్వోత్తరారణులగు
టరు జెదరి కాల్చిననుసీతా।
అంగంబు బిందువు లింగంబు నాదంబు
లింగాంగ సంగమౌ సీతా।

మంగళోదారచిన్మయకళాసారమని

లింగాంగులెన్నుదురుసీతా।

నిస్పృహాబిందునాదకళాలయాభ్యా

ము స్వస్వవస్థయగుసీతా।

నిత్యయానంద పరశివుడంము వెలుగునే

త త్వయుండయ్యోగిసీతా।

కలమనః పవనముల్కుర్వారశిఖభని

విలయంబునొందగాసీతా।

పలుమరునివాతదీపముభంగినచలుడై

వెలుగునిశ్చేష్టుడైసీతా।

ఇదియె తారకయోగమింకనీకమనస్క

పద మెరింగింతునోసీతా।

కదసియమనస్కమార్గము నెరుంగనివారలు

తుదినసతర్కముగునుసీతా। ౩౭౦।

తారకముసంపూర్ణము.



శ్రీరస్తు.

# సీతపాట.

## అమనస్కము.



అమనస్కమని చెప్పునది రాజయోగమా

ముబ్రహ్మవిద్యగా సీతా ।

మాత్రులకునిది మహా సులభమగు పద్ధతుల

ధముసుమీ కుమాత్రులకు సీతా ।

అమనస్కమనమానసములేని యవస్థ

సమదృష్టి నెరుగదగు సీతా ।

కి మాలమిత్రునకు చీకటిలేని గతివారా

ముతేమ నాశనముచుసీతా ।

మాత చిద్దృష్టి విచారింపనంతచి

త్తము విచారాక్కృతిని సీతా ।

క్రమముతో చిత్క తాతురముగనునంతగా

మాయమును లేమిచేసీతా ।

మానసప్రళయంబు గానివారలకుబ్ర
హ్మానందమనిలేదుసీతా।
...నిధి నోలలాడక నుదుఃఖదా
వానలంబార దేసీతా।
...చేమునో నిగ్రహము చేయవలెనంచు
... మతులూహింతురోసీతా।
... పారాసార విజ్ఞానహీనులా
గమతాంత్రికులువారుసీతా ౫౦।
... మానసముసటు లేకుండజూడక
...నమున నుండగనిసీతా।
... మునిగ్రతకు దెత్తుమనువారు
...వలజ్ఞానులోసీతా।
... ముని పట్టిభక్తింతు
...లిచిత్తమునుసీతా।
... బంధింపసమకట్టిన దురాత్ములిల
వట్టివెఱ్ఱులుసుమీసీతా।

తానాత్మనన్న విజ్ఞానంబు దృఢమైన
మానసంబేదింక సీతా ।
తానాత్మనన్న విజ్ఞానంబు గల్గుటే
మానసంబంటివా సీతా ।
మొలకయాతలపున మిణలి మిథ్యాగానాను
సంతలంపు నశించు సీతా ।
పలువార దృష్టాంతములు కొన్ని నీకిప్పుడు
తెలియ చెప్పెద వినుము సీతా ।
భ్రమచేత త్రాడు సర్పము భంగి దోచిన
భ్రమను త్రాడైనట్లు సీతా ।
భ్రమచేమనంబే ప్రపంచమై తోచు జ్ఞా
నము నచిద్రూపమౌ సీతా ॥ ౧౦౦
మానసంబే సత్యమైన సుప్త్యాదులను
తానేల లేకుండు సీతా ।
తాను సుప్త్యాదులను నేనేమి యెరుగనను
మానసము లేదిగను సీతా ।

నేనేను మొనగనని మానసములేనిగను
జ్ఞానంబు తానుమీసీతా।
[illegible]నాత్మునకు భాస్వద్గుణంబనుచు పెం
పగాని తార్కికులంద్రుమసీతా।
[illegible]లు వారు దుర్మార్గులై లాతంపు డా
[illegible]ండగుసుమీ సీతా।
[illegible] దిరహితచిత్ప్రకాశస్వరూపుండ
[illegible]ండాతడోసీతా।
[illegible]చిద్వ్యాప్తిచే జగములు జడంబులై
[illegible]గి గానుపించునోసీతా।
[illegible]ల చిద్వ్యాప్తిచే తగనసద్రూపమై
జగము గన్పట్టదో సీతా।
[illegible] భావంబైన సచ్చిదానంద మయు
డగు నంతలోనదా సీతా।
[illegible]గమజ్ఞులగు బ్రహ్మ విష్ణు రీయర్థమే
పొగడుదురు కేబగల్ సీతా॥  ౪౧౧

మునుసచ్చిదానంద ఘనుడు తానైనయా
వెనుకపరికింపగా సీతా।
అస్మిత యడచు భయమయమైన మానసమీని
కనుబుదిమె గురుకీలు సీతా
కుసుమత్న మెరుగకను పరిపరివిధంబులను
పరికింతు రజ్ఞులో సీతా।
కుసుమత్న మెరుగుబుధవరుల కయ్యదమే
కరతలామలకమో సీతా।
ఘనమనో నిగ్రహైకాగ్రతలు లేక ఘట
మునుగాంచు చందమున సీతా।
అనిశమూరక ననాయాసముగ తన్నుతా
గనవచ్చు యుక్తిచే సీతా।
విషయమిది యితడు నిర్విషయుడనుయుక్తి తా
విషమమని యంటినా సీతా।
ఋషనేత్రి యతడు నిర్విషయభూతుండయ్యు
విషయుడై యుండునో సీతా।

శ్రుతులు సర్వం ఖల్విదం బ్రహ్మ
యని పలుకునటుగాన సీతా।
విషయవిషయంబు లెవ్వియైన
చినవిశ్వమాత్మ సీతా॥ ౧౭
వాదిమ్మృతాన్యములు మృత్తుగా
కనఁగన్ను చంద్రము సీతా।
భూషణము హాటకంబుగా
కనఁగన్ను కినసిని సీతా।
బుద్బుద ఫేన విసరములు
జలముగా గన్నట్లు సీతా।
ఖడ్గకంఠాదులను యినుముగా
తెలపోయు రీతినో సీతా।
సర్వ ప్రపంచంబు నాత్మగా
నరయంగ తగుసుమీ సీతా।
యంగదగునన్న, మెరుకయింతియె కాని
పరమాత్ముడేనుమీ సీతా।

బ్రాహ్మణుడు కానయ్యు పలుమారుబరికించి
బ్రాహ్మణుడనన నేలసీతా ।
బ్రహ్మంబు కానయ్యు పలుమారువివరించి
బ్రహ్మమేనన నేల సీతా ।
బ్రహ్మంబు గాంతునని భావించునతడె చి
ద్బ్రహ్మస్వరూపుడౌ సీతా ।
బ్రహ్మాదులెరుగరే పరమసచ్చిన్మయ
బ్రహ్మమే ననుకేలుసీతా ॥ ౪౩ ।
కఠినందుకొరకు వైరాగ్యవిజ్ఞానోప
రతుల కాయరు బుధులుసీతా ।
శ్రుతులు సద్గురువులీగతి చెప్పుదురుపము
న్నతివాని వినుమింకసీతా ।
ఇలనిహాముత్రార్థఫలభోగమువిరాగ
మెలమివైరాగ్యమాసీతా ।
తొలుదొల్తనిదియె కావలెను మోక్షేచ్ఛ
కలుగునిశ్చయముగాసీతా ।

వేరుతానన్న విజ్ఞానమావశ్యకము
జ్ఞానులకు ధృఢముగానీతా।
జ్ఞానిమహావాక్యబోధానుభవము వి
జ్ఞానమననొప్పనోనీతా।
పరసుఖుడగువాని తెరగునమరాపాన
పరవశునిచందమునసీతా।
పరమశాంతమునమే స్మరచియుండుట యెపో
పరమోపరతియందు)సీతా।
వైరాగ్యమదిలేని వారలకుసారమువి
చారంబులేదనుమినీతా।
సార వైరాగ్యవిజ్ఞాన శూన్యులకువ్యా
పారోపరతి లేదునీతా॥ ౪౮౦॥
నేటుగామిగులనిమ్మాట దేరనివారు
దాటుమాటలవారునీతా।
మాటలేమాటలా పాటితాటోటులకు
బోటిపాటుములేదనీతా।

సకలవాసనలు భస్మముగాక మోక్షమూ
రకగల్గదేరికినిసీతా।
ప్రకటవిజ్ఞానసంపత్తియాద్యంత మే
నిక నెఱింగింతువినుసీతా।
ఇంతిప్రై మోహ మొక్కింత గల్గినజ్ఞాన
మింతైనకుదరదోసీతా।
అంతకన్నన నర్థమర్థంబుపైనాన
చింతలకుమూలమోసీతా।
సంతతంబటుగాన శాంతాత్మజాధరావి
భ్రాంతినిజంపతగుసీతా।
శాంతుడైనిలిచి రాజసతామసములన
త్యంతముగభంజించిసీతా।
మించికామమును ఖండించిక్రోధమును ని
ర్జించిలోభముడించిసీతా।
పొంచిమోహము నివారించిమత్సరమువ
జించిమదమువారించిసీతా। ౮౫౦।

మంచిసాత్వికముసాధించిరాగాదులవ
ధించిగర్వముదుంచిసీతా।
అంచితానుతకర్మ సంచయంబులసన్య
సించిశాంతివహించిసీతా।
మెంచిగోవిందునిభజించిశంకరునిపూ
జించిభక్తిధరించిసీతా।
సంచితాఘముల నిర్జించిపుణ్యంబులా
ర్జించిహరికర్పించిసీతా।
పరిశుద్ధచిత్తుఁడైవరమోక్షకాంక్షచే
పరమవైరాగ్యమునసీతా।
పరమార్థలోలసత్కరుణాంబునిధియైన
గురునిసందర్శించిసీతా।
గురుదేశివుండుసద్గురుడెవిష్ణుండున
ద్గురుడెపరమాత్ముడనిసీతా।
గురుభక్తిచేతసద్గురుని సేవింపదగు
నిరతముముముక్షువౌసీతా।

స్థిరభక్తిగురుపాదతీర్థప్రసాదముల్
వరుసభుజియింపదగుసీతా।
గురుభక్తిలేని పామరునికీధరముక్తి
దొరకదెన్నటికినోసీతా॥ ౪౮
శాంతుడైయంత వేదాంతతాత్పర్యమా
ద్యంతమాకర్ణించిసీతా।
మంతనంబునవానిచింతించి సంశయం
బింతైనలేకనోసీతా।
పంచేంద్రియముల నిర్జించి చిత్తమునిగ్ర
హించియేకాంతుడైసీత।
పంచకోశాంతఃప్రపంచమంతయునిషే
ధించిచిత్సాక్షియైసీతా।
అపరోక్షసత్సంచిదానందుడగుచుత
ద్విపరీతములడంచిసీతా।
అపగతభ్రాంతుడు నిష్కపటశాంతాత్మకుం
డుపదేశసహితుడైసీతా।

ఘనతరాష్టాంగయోగసమాధినిష్ఠుడై
యనిశముపసింపదగుసీతా।
వినుమాప్రకారమే వినుపింతునానంద
మనుభవముగానింకసీతా।
తొలుత దేహేంద్రియాదుల నేతియనువాక్య
ములనిషేధించియోసీతా।
పలుమారుచిత్పరబ్రహ్మమే ననుయుక్తి
దెలియుటే యమము సుమిసీతా॥ ౪౨౦॥
వినువాడస్పర్శంబు గొనువాడదృశ్యంబు
గనువాడ నేననియుసీతా।
అనువాడ తావిగైకొనువాడ నేనునే
ననువాడ నేననుచుసీతా।
తెలిసినిశ్చలసమాధిస్థుడైయాజ్ఞప్తి
పలుమారెరుంగుచునుసీతా।
కలితాఖిలేంద్రియంబుల నిగ్రహించుట
ఇల నియమయోగమోసీతా।

లలితసుఖాసీన సలలితానందమున
తులదూగుటాసనముసీతా।
పలుమాయనామరూపముల రేచించు టే
కలిత రేచకముసుమిసీతా।
మునుసచ్చిదానందమును బూనితనయంపు
గనుటపూరకముసుమిసీతా।
అనిశంబుజీవపరమాత్మైక్యమెరుగుటే
వనితకుంభకముసుమిసీతా।
పరిశ్రాంతాయామమీమాటనీరీతి
పరినభ్యసింపదగుసీతా।
అరయప్రత్యాహారమగుజగత్తృణముచి
త్పరమాత్మిపైచుటేసీతా॥ ౫౦
పూనిచిద్బ్రహ్మంబు నేననుసదానుసం
ధానమేధ్యానమోసీతా।
దానినెల్లప్పుడుచిత్తమునందునిలుపుటే
జ్ఞానధారణయగునుసీతా।

పరసమాధియురెండుదెరగులనిపండితుల్
పరికించిపల్కుదురుసీతా ।
[illegible]రయంగసవికల్పనిర్వికల్పంబులన
బరగుసవివినుమింకసీతా ।
కల్పనాతీతప్రకాశమేననుచుసవి
కల్పమునసుండగాసీతా ।
అల్పముగనవియుసంకల్పమనితోచుటవి
కల్పసహితసమాధిసీతా।
సర్వంబుమిథ్యగాచర్చించిపిదపయీ
సర్వంబుబ్రహ్మమనిసీతా ।
నిర్వికారుండగుచునిశ్చేష్టుడైయుంట
నిర్వికల్పసమాధిసీతా ।
రాజీవనేత్రియికరాజయోగసమాధి
రాజితంబిదివినుముసీతా ।
పూజితమువరయోగిరాజితముసేవితము
రాజమార్గంబునిదిసీతా॥ ౮౯౦॥

ఏలక్ష్యమునదోచునీలక్ష్యశతకోటు
లాలక్ష్యమునదోచసీతా।
సిరియానందమున దేలియుపరతులచే
సోలుటసమాధియగుసీతా।
ఏచూపుసకలబాహ్యేంద్రియార్థములగను
నాచూపు వెలిచూపుసీతా।
ఏచూపుసకలాంతరింద్రియార్థములగను
నాచూపులోచూపుసీతా।
ఏచూపుబాహ్యాంతరింద్రియార్థములగను
నాచూపుమధ్యమముసీతా।
ఏచూపుచేనాలనీచూపు తెరుగనగు
నాచూపుశాంభవియెసీతా।
దృశ్యంబుమాయంబు దృశ్యంబునామంబు
దృశ్యంబెమానసముసీతా।
దృశ్యంబుగాదల్లదృక్కెన్నటికినదియు
నశ్యంబుగాదిదోసీతా।

తాదృశంబీదృశంబు తాదృశంబనుచుఁ బాండ్ర
తాదృశత్వంబుగాఁదగుసీతా ।
యీదృశత్వసంకల్పత్రైవృత్తి కల్పితంబగుచు
న్మాదృశకల్పనాదృక్కుసీతా ॥ ౫౦౦।
వెలిచూపుచే నానావస్తుసమూహముల్ద్రోచి
కలయుచున్నట్టి యంతర్ముఖంబుసీతా ।
అలసచ్చిదానందమూర్తిగాఁ జిత్తున్నగా
దెలియుచుంటె తత్త్వముగనుసీతా ।
పరగలోకాంతరోదయసంకల్పశక్తులను
పరిశీలించి కల్పించుకొనుసీతా ।
పరిపూర్ణచిన్మయానందబ్రహ్మమనిఛాయల
బారకుండునదియేసుంతాసీతా ॥
తనయందుపర్వంబులగు విపర్యయములుతన్ను
గనినకల్పనాయనుభవసిద్ధిసీతా ।
అనిశముచిదానందమయాంతరంగములను
ఘనమధ్యదృష్టి చేసిసీతా ।

తరుణిదృగ్దృశ్యభేదములేకనంతటను
పరిపూర్ణుడగుచునో సీతా।
బరువడినివాతదీపమురీతినచలుడై
మెరయదగుశాంభవినిసీతా।
అనిశమీరీతినిసమాధినిష్ఠుండైన
ఘనుడుమద్రూపుడో సీతా।
కనగవైరాగ్యవిజ్ఞానోపరతులట్టి
ఘనునిసేవించునో సీతా॥ ౨౧౦॥
అమనస్కయోగమార్గమువాడెరుంగఁ
భ్రీములన్యెరుగరో సీతా।
విమలుండుతగసర్వసముడుజగద్గురుం
డమనస్కుడాతడో సీతా।
అతడె నారాయణుండతడె మహాదేవు
డతడబ్జగర్భుడో సీతా।
అతడె సేవనీయుంబుహరిహరబ్రహ్మాదు
లతని సేవకులుసుమీ సీతా।

అతఁడేజీవన్ముక్తుఁడతఁడేబ్రహ్మజ్ఞానియు
తఁడుశ్రీగురుమూర్తిసీతా।
అతనికకర్మ్యోదవిధిప్రతిషేధములగల్గ
వతఁడుసర్వజ్ఞుఁడోసీతా।
కలుషముల్ ఘనపుణ్యములుబొరయుపతనియా
గలునిప్పునంటునేసీతా।
కలనైనసుఖదుఃఖములకుబల్ శీతోష్ణ
ములకులోఁబడుఁగాడుసీతా।
దూషింపఁదలుకలోఁ భాషింపఁడవ్వరిని
ద్వేషింపఁడాతఁడోసీతా।
వేషభావలకునంతోషింపఁడజ్ఞులను
శోషింపఁజేయుఁడోసీతా॥ ౫౨౦
భయమొందఁడెన్నఁడాపదలొందిసిరులకును
ప్రియమొందఁడాతఁడోసీతా।
జయపరాజయములనంశయమొన్నఁడెరుగఁడే
భయమెరుఁగఁడతఁడుసీతా।

మానంబుతన పెన్నిధానంబుగాగైకొను

దానిచూచుచుమంటిసీతా ।

వానిగని శ్రీమోక్ష మానినియుపలక్షిత

స్నానించు పొందుకై సీతా ।

ఈ॥

మూమూఢికెప్పితినిసీతా ।

నారివినుమిది వేదసారంబు బ్రహ్మవి

ద్యారహస్యార్థమో సీతా ।

ఇదియుపనిషత్సార మిది బ్రహ్మసూత్రార్థ

మిదియగీతార్థ మోసీతా ।

ఇదిరాజయోగ మిద్యోదిదినసమయోగా

దిది బ్రహ్మవిద్యనుమి సీతా ।

ఇలమీదనీయర్థ మెఱుగ రెవ్వరునీకు

తెలిపితిన ప్రేమచేసీతా ।

ఇలపరశురాముడు తులింగమూర్తియన
వెలయుఘనుమమునయించినీత ।
కొలిచి నారాయణాత్ములచేత తారకము
దెలిసిరిమా చిత్తమున సీతా ।
శ్రీమహాదేవశిష్యులమొదలుగల సాం
ఖ్యామనస్కము తెలిసి సీతా ।
తామహాధన్యులై పొందిరిలు భువిజనుండు
ధన్యులౌ మార్గమున సీతా ।
సనయసీతారామ నామపారాయణపారాలు
యనుభవస్తురంచేసి సీతా ।
ఘనయుక్తి [illegible] వెల్ల
విని ధన్యులౌదురో సీతా ।
ఈపాటవిన్న వారికి [illegible]
కేపారధన్యులౌ సీతా ।
ఆపరంజ్యోతి [illegible]
ద్రూపులై ధన్యులౌ సీతా ।

ఈపాట చదువువారాపఠినొందుదురు
శ్రీపతిస్థానమోసీతా।
ఈపాటవ్రాయువారేప్రొద్దువలచిన
న్నేపొందుదురుసుమీసీతా॥ ౫౹

అనుచుబోధించినిజహస్తంబుమస్తకం
బునజేర్చి యుడిసమ్ముసీత।
వినుమీరహస్యమే వేదాంతసారమిఁ
యనుభవముగాజూడుసీత।

అనిన విని సీత పరమానంద భావ్యము
కనుగొనలజెందగాఁబ్రొక్కె।
కనుగొంటినే తమ్మికంటిముక్కంటులకు
గనరాని నిన్నుశ్రీరామా।
అనుభవంబయ్యెనీ యర్థమంతయు నేను
నను నేనుగంటిశ్రీరామా।
ఘనధన్యనైతిననవిని కౌగలించి
వనధినిద్దరునోలలాడి।

దయతోడ భద్రగిరి తటమునను నెలకొనిరి
ప్రియభక్తులను బ్రోచుకొరకు ।
జయరామ శ్రీరామ జానకీప్రియరామ
జయ భద్రగిరి రామ శరణు॥



అమనస్కము సంపూర్ణము.



# తెలుగు బాలరామాయణము.

మాటలయిన బాగుగరాని బాలురచే సహితాభ్యాసముచేయఁబడునట్లు స్వల్పకాలములోనే సంస్కృతబాలరామాయణమును చదివించి వారిని సంస్కృతజ్ఞులుగ జేయు దుర భ్యాసము చిరకాలమునుండి యాంధ్రదేశమున నేర్పడి యున్నది. ఈ దుర్వ్యవహారము పోవలెనని, బాలురకు సులభముగ రామాయణకథను నేర్పుటకును దానిచదువుటకు [illegible] చుటకును చదువువారికిని వినువారికిని సార్థకముగనుండు నట్లు మనోహరమగు రీతిని సంస్కృతమునకు సరియైన తెనుగుపద్యములతో నీ పుస్తకము ప్రాచీన కవీశ్వరులచే రచియింపబడినది; పాఠశాలోపాధ్యాయులు దీనిని తమ పాఠశాలలయందు బాలురచే చదివించి వారి యభి వృద్ధికి దోడ్పడుదురని కోరుచున్నాము.

ప్రతి ౧ కి ... రు ౦-౦-౬

ప్రతులు ౧౦౦ కి ... ... రు [illegible]

పోష్టేజి వి. పి. ఛార్జి ఖర్చులు కొనువారు భరింపవలెను.

[illegible] అండ్ కంపెని,

చెన్నపట్నము.